## బాలికను అపహరించి.. లైంగిక దాడి

నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు



కేసు వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ అఫ్రష్ అలీ

అడ్డతీగల: బాలిక అదృశ్యం కేసులో అడ్డతీగల పోలీసులు వేగవంతంగా దర్యాప్తు చేసి, నిందితుడిని అరెస్ట్ చేశారు. ఈ మేరకు రంపచోడవరం డీఎస్పీ అఫ్రష్ అలీ గురువారం అడ్డతీగల పోలీస్ స్టేషన్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. వివరాల్లోకి వెళితే.. అడ్డతీగల మండలంలోని ఓ గ్రామానికి చెందిన 17 ఏళ్ల బాలిక అక్టోబర్ 20వ తేదీ తెల్లవారుజామున 2 గంటల సమయంలో ఇంటి నుంచి వెళ్లిపోయింది. ఈ మేరకు అందిన ఫిర్యాదుతో అడ్డతీగల సీఐ బి.వినోద్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అడ్డతీగల పోలీసులు వేగంగా స్పందించి అదృశ్యమైన బాలికను సురక్షితంగా రక్షించారు. వీరభద్రపురం గ్రామానికి చెందిన పలివెల వినయ్ (21) అనే యువకుడు తనను అపహరించి, పలుమార్లు బెదిరించి లైంగిక దాడికి పాల్పడినట్లు బాలిక తెలిపింది. ఈ విషయాన్ని ఎవరికైనా చెబితే చంపుతానని బెదిరించాడని వివరించింది. దీంతో బాలిక అదృశ్యం కేసును, మైనర్‌పై లైంగిక దాడి, క్రిమినల్ బెదిరింపు, పోక్సో చట్టంలోని కఠినమైన నిబంధనల కిందకు కేసు మార్చారు. ఈ దర్యాప్తులో భాగంగా గురువారం అడ్డతీగల పోలీసులు పాపంపేట గ్రామం వద్ద నిందితుడు పలివెల వినయ్‌ను అరెస్ట్ చేశారు. అనంతరం కోర్టులో హాజరుపరిచి, రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు రిమాండ్ కోసం తరలించారు.

# తుఫోన్ తంటాలు

**చేతిలో స్మార్ట్‌ఫోన్ ఉంటే జేబులో డబ్బుల్లేక పోయినా ఫర్వాలేదనే ధీమా.. క్షణాల్లో జరిగే డిజిటల్ చెల్లింపులు.. నిమిషానికో అప్‌డేట్ ఇచ్చే సోషల్ మీడియా..డిజిటల్ యుగంలో ముందుకు దూసుకుపోతున్నామనే ఆలోచనలను ఒక్క తుపాను తుడిచిపెట్టేసింది. ప్రకృ**తి ముందు మనిషి ఎప్పుడూ తక్కువే అని నిరూపించింది. భారీ వర్షాలు, ఈదురు గాలులకు విద్యుత్ స్తంభాలు, చెట్లు కూలిపోవడంతో సెల్‌ఫోన్లు మూగబోయాయి. ఇంటర్నెట్ సేవలు నిలిచిపోయాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

- అర్నబ్ పంజాతో మూగబోయిన ఫోన్లు
- అస్తవ్యస్తమైన ఆధునిక టెక్నాలజీ
- విద్యుత్ కట్, ఇంటర్నెట్ బంద్
- డిజిటల్ చెల్లింపులకు బ్రేక్




సాక్షి, రాజమహేంద్రవరం: ఆధునిక కాలంలో మానవుడు ఎన్నో డిజిటల్ సౌకర్యాలు పొందుతున్నాడు. ఇంటిలోనే కూర్చుని ఫోన్ ద్వారా తన పనులన్నీ చేసుకుంటున్నాడు. అయితే ఈ సాంకేతికను అర్నబ్ తుపాను బెంబేలు పెట్టించింది. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో మొబైల్ ఫోన్లకు చార్జింగ్ లేక, నెట్‌వర్క్ సరిగ్గా, అందక, ఇంటర్నెట్ సేవలు అస్తవ్యస్తమై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. చేతిలో ఫోన్ ఉన్నా ఉపయోగం లేకుండా పోయింది. బ్యాంకు ఖాతాలో డబ్బులున్నా చెల్లించలేని పరిస్థితి ఏర్పడింది. ఆన్‌లైన్ ప్రపంచానికి అలవాటుపడిన జనం ఒక్కసారిగా ఆఫ్‌లైన్ జీవితంలోకి వెళ్లాల్సి వచ్చింది. డిజిటల్ దూకుడుకు ప్రకృతి కళ్లెం వేసింది.

### చార్జింగ్ లేక అవస్థలు

స్మార్ట్‌ఫోన్ అంటే కేవలం మాట్లాడేందుకు మాత్రమే కాదు. వార్తలు తెలుసుకోవడం, బ్యాంకు లావాదేవీలు నిర్వహించడం, ప్రయాణ వివరాలు చూడటం, అత్యవసర సమాచారం చేరవేయడం వంటి ఎన్నో పనులకు ఆధారంగా మారింది. అలాంటి ఫోన్‌కు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో చార్జింగ్ సమస్య ఎదురైంది. ఇప్పటికే చార్జింగ్ ఉన్న ఫోన్లలోనూ నెట్‌వర్క్ అంతరాయాలు ఇబ్బందులకు గురిచేశాయి. జిల్లా జనాభా సుమారు 23 లక్షలకు పైగా ఉంది. వారంతా సుమారు 8 లక్షలకుపైగా ఫోన్లు వాడుతున్నారని ఓ అంచనా. ఈ క్రమంలో పలు ప్రాంతాల్లో జియో, బీఎస్ఎన్ఎల్ వంటి నెట్‌వర్క్ సేవలు సరిగ్గా అందకపోవడంతో కాల్స్, ఇంటర్నెట్ వినియోగానికి ఆటంకాలు ఏర్పడ్డాయి.

### అకౌంట్లలో డబ్బులున్నా..

ఇంటర్నెట్ సేవలు దెబ్బతినడంతో డిజిటల్ చెల్లింపులు చెల్లింపులకు ఆటంకాలు ఎదురయ్యాయి. జిల్లా వ్యాప్తంగా రోజువారీ సుమారు రూ.5 కోట్ల వరకూ ఆన్‌లైన్ లావాదేవీలు జరుగుతాయి. ముఖ్యంగా పెట్రోల్ బంకులు, దుకాణాల వద్ద డిజిటల్ చెల్లింపులు ఎక్కువ. అలాంటి చోట ఫోన్‌పే చేయలేక వినియోగదారులు ఇబ్బందులు పడ్డారు. పెట్రోల్ బంకుల వద్ద వాహనదారులు తీవ్ర అవస్థలు పడ్డారు. బ్యాంకు ఖాతాల్లో డబ్బులున్నా చేతిలో నగదు లేక అవసరమైన వస్తువులు కొనుగోలు చేయలేని పరిస్థితి కొందరికి ఎదురైంది. తెలిసిన వారిని చేబదులు అడిగినా వారి వద్ద నగదు లేకపోవడంతో అవస్థలు తప్పలేదు.

### సోషల్ మీడియాకు దూరం

ఉదయం నిద్ర లేచింది మొదలు రాత్రి పడుకునే వరకు ఫోన్‌లోనే కాలక్షేపం చేసే అలవాటు చాలా మందికి ఉంది. వాట్సాప్ సందేశాలు, ఫేస్‌బుక్ పోస్టులు, ఇన్‌స్టాగామ్ రీల్స్, యూట్యూబ్ వీడియోలతో సమయం గడిపేవారు ఇంటర్నెట్ సేవలు నిలిచిపోవడంతో అసహనానికి గురయ్యారు. నిమిషానికోసారి ఫోన్ చూసే అలవాటున్నవారు తాజా పోస్టులు, సందేశాలు చూడలేక ఇబ్బందిపడ్డారు. మరో వైపు తుపాను పరిస్థితులపై సమాచారం తెలుసుకోవాలన్నా నెట్ అందుబాటులో లేకపోవడం సమస్యగా మారింది.

### బోసిపోయిన బస్టాండ్, రైల్వేస్టేషన్

భారీ ఈదురు గాలులకు పలు చోట్ల చెట్లు కూలి రహదారులపై పడటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. జిల్లాలోని రాజమహేంద్రవరం, కొవ్వూరు, గోకవరం, మండపేట డిపోల నుంచి సర్వీసులన్నింటినీ బుధవారం ఆర్టీసీ అధికారులు పూర్తిగా రద్దు చేశారు. గురువారం వాతావరణం సద్దుమణగడంతో సరీ్వసులు పునరుద్ధరించారు. మరోవైపు రోడ్లపై అడ్డంకుల కారణంగా కొన్ని ప్రాంతాల్లో రాకపోకలు నిలిచిపోవడం, మరికొన్ని చోట్ల రాకపోకలు ఆలస్యం కావడంతో గ్రామీణ ప్రాంతాలకు వెళ్లాల్సిన ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. అత్యవసర పనులపై బయలుదేరినవారు సైతం గమ్యస్థానాలకు చేరుకునేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కోవాల్సి వచ్చింది.

### రైళ్ల రాకపోకలకు అంతరాయం

తుపాను ప్రభావంతో పలు రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడటంతో ప్రయాణికులు తమ ప్రయాణ ప్రణాళికలను మార్చుకోవాల్సి వచ్చింది. సుమారు 32 రైళ్లు రద్దు కావడం, మరికొన్ని సేవల్లో మార్పులు చోటుచేసుకోవడంతో రాజమహేంద్రవరం మీదుగా ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. ప్రయాణికులతో రద్దీగా కనిపించే రైల్వే స్టేషన్ తుపాను ప్రభావంతో బోసిపోయింది.





## చార్జింగ్ కష్టాలు

తుపాను కారణంగా కోనసీమ జిల్లాలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. సెల్‌ఫోన్లకు చార్జింగ్ పెట్టుకునే వీలులేక మూగపోయాయి. దీంతో ప్రజలు ఎక్కడ విద్యుత్ ఉంటుందో అక్కడకు వెళ్లి తమ ఫోన్లకు చార్జింగ్ పెట్టుకున్నారు. ఈ క్రమంలో గురువారం మధ్యాహ్నం అమలాపురం ఆర్టీసీ బస్టాండ్‌లో ఇలా చార్జింగ్ పెట్టుకుంటూ కనిపించారు.

– సాక్షి, ఫొటోగ్రాఫర్, రాజమహేంద్రవరం


అప్పనపల్లిలో జనరేటర్‌పై ఇన్వర్టర్లకు చార్జింగ్ కోసం క్యూ కట్టిన ప్రజలు

అర్నబ్ తుపాను ధాటికి జిల్లాలో విద్యుత్ వ్యవస్థ పూర్తిగా ధ్వంసమవడంతో మూడు రోజులుగా పల్లెలన్నీ చీకట్లోనే మగ్గుతున్నాయి. ఇళ్లల్లోని ఇన్వర్టర్లు సైతం చార్జింగ్ అయిపోయి మొరాయించాయి. చార్జింగ్ లేక సెల్‌ఫోన్లు సైతం మూగపోయాయి. దీంతో, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇదే అదనుగా కొంతమంది జనరేటర్లతో ఫోన్లు, ఇన్వర్టర్ బ్యాటరీలకు చార్జింగ్ పెడుతున్నారు. దీనికోసం వారు భారీగానే వసూళ్లు చేస్తున్నప్పటికీ గత్యంతరం లేక పలువురు అక్కడ బారులు తీరుతున్నారు. అప్పనపల్లిలో ఇన్వర్టర్ బ్యాటరీ చార్జింగ్‌కు రూ.150 తీసుకోగా, మరికొన్ని గ్రామాల్లో గంటకు రూ.వెయ్యి వరకూ తీసుకున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.

– మామిడికుదురు

ఫారం నెం–14 (రెగ్యులేషన్–33(2) చూడుము)

**రికవరీ ఆఫీసర్–I/II వారి కార్యాలయం**
**డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ హైదరాబాద్ (డిఆర్‌టి–2)**
మొదటి అంతస్తు, త్రివేణి కాంప్లెక్స్, అబిడ్స్, హైదరాబాద్–500001

**డిమాండ్ నోటీసు**

(అప్పులు & దివాలా చట్టం 1993 యొక్క రికవరీ సెక్షన్ 25 నుండి 28 వరకు నోటీసు మరియు ఆదాయపు పన్ను చట్టం 1961లోని రెండవ షెడ్యూల్‌లోని రూల్ 2 ప్రకారం)

ఆర్‌సి/670/2024 15-10-2026

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్
వర్సస్
మెస్సర్స్ శ్రీ బాలాజీ ట్రేడర్స్ మరియు ఇతరులు

టు

(సిడి–1) మెస్సర్స్ శ్రీ బాలాజీ ట్రేడర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నర్ : ఎస్. రవీంద్ర రెడ్డి, 1–1, వెదురుపాక రోడ్డు, పసలపూడి, రాయవరం మండలం, తూర్పుగోదావరి – 533271.
(సిడి–2) శ్రీ కొవ్వూరి రాజా చెల్లా రెడ్డి, వృత్తి : బిజినెస్, 19-6-7/1, రత్నంపేట, రామచంద్రాపురం, తూర్పుగోదావరి, ఆంధ్రప్రదేశ్ – 533255.
(సిడి–3) శ్రీ సత్తి ఆదినారాయణ రెడ్డి, తండ్రి : సత్తి వీరా రెడ్డి, వృత్తి : బిజినెస్, పసలపూడి, తూర్పుగోదావరి, ఆంధ్రప్రదేశ్ – 533261.
(సిడి–4) శ్రీ రవీంద్ర రెడ్డి సత్తి, తండ్రి : సత్తి ఆదినారాయణ రెడ్డి, వృత్తి : బిజినెస్, పసలపూడి, తూర్పుగోదావరి, ఆంధ్రప్రదేశ్ – 533261.
(సిడి–5) శ్రీమతి సత్తి జయలక్ష్మి, భర్త : శ్రీ రవీంద్ర రెడ్డి సత్తి, వృత్తి : బిజినెస్, 1–106, మెయిన్ రోడ్డు, రాయవరం మండలం, పసలపూడి, తూర్పుగోదావరి, ఆంధ్రప్రదేశ్ – 533261
(సిడి–6) శ్రీ సత్తి వీర మణికంఠ ఆది నారాయణ రెడ్డి, తండ్రి : రవీంద్ర రెడ్డి కంది, వృత్తి : బిజినెస్, 1–106, మెయిన్ రోడ్డు, రాయవరం మండలం, పసలపూడి, తూర్పుగోదావరి, ఆంధ్రప్రదేశ్ – 533261.
(సిడి–7) శ్రీ సత్తి రాజేంద్ర రెడ్డి, తండ్రి : ఆదినారాయణ రెడ్డి, వృత్తి : బిజినెస్, 1–106, మెయిన్ రోడ్డు, రాయవరం మండలం, పసలపూడి, తూర్పుగోదావరి, ఆంధ్రప్రదేశ్ – 533261.
(సిడి–8) శ్రీ కొవ్వూరి సత్యనారాయణ రెడ్డి, తండ్రి : సత్తి రాజు, వృత్తి : బిజినెస్, 3–117, పసలపూడి, రాయవరం, తూర్పుగోదావరి, ఆంధ్రప్రదేశ్ – 533346.
(సిడి–9) శ్రీమతి సత్తి విజయలక్ష్మి, తండ్రి : రాజేంద్ర రెడ్డి, వృత్తి : బిజినెస్, 1–106, పసలపూడి, రాయవరం, తూర్పుగోదావరి, ఆంధ్రప్రదేశ్ – 533346.
(సిడి–10) శ్రీ చైతన్య రైస్ మిల్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నర్ : చింతా వెంకట రెడ్డి, 1–1, వెదురుపాక రోడ్డు, పసలపూడి, తూర్పుగోదావరి, ఆంధ్రప్రదేశ్ – 533261.
(సిడి–11) శ్రీ అగస్త్యేశ్వర రైస్ ఫ్లోర్ మిల్, ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ట్‌నర్ : కొవ్వూరి అనసూయ, డి.నెం.4–29, చెల్లూరు గ్రామం, రాయవరం మండలం, తూర్పుగోదావరి, ఆంధ్రప్రదేశ్ – 533271.
(సిడి–12) కొవ్వూరి అనసూయ, తండ్రి : కె. సత్యనారాయణ రెడ్డి, వృత్తి : బిజినెస్, డి.నెం. 4–29, చెల్లూరు గ్రామం, రాయవరం మండలం, తూర్పుగోదావరి, ఆంధ్రప్రదేశ్ – 533271.
(సిడి–13) కొవ్వూరి వెంకట రామ రెడ్డి, వృత్తి : బిజినెస్, డి.నెం.1–1, వెదురుపాక రోడ్డు, పసలపూడి, తూర్పుగోదావరి, ఆంధ్రప్రదేశ్ – 533261.

ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ హైదరాబాద్ (డిఆర్‌టి 2) వారు ఓ.ఎ/27/2020 లో ఆమోదించిన ఉత్తర్వుల ప్రకారం జారీ చేసిన రికవరీ సర్టిఫికెట్ ప్రకారం బకాయి రూ.23,17,39,699.00 (అక్షరాల ఇరవై మూడు కోట్ల పదిహేడు లక్షల ముప్పై తొమ్మిది వేల ఆరు వందల తొంబై తొమ్మిది రూపాయలు మాత్రమే) + పెండెంటలైట్ & భవిష్య వడ్డీ వార్షికంగా @ 9.60% చొప్పున వడ్డీ మరియు ఖర్చుతో కలిపి తేదీ:14/01/2020 నుండి వార్షిక వడ్డీలు మరియు ఖర్చులు రూ.2,25,000/- (అక్షరాల రెండు లక్షల ఇరవై ఐదు వేల రూపాయలు మాత్రమే) మీరు చెల్లించవలెను. (ఉమ్మడిగా మరియు విడిగా/పూర్తిగా/కొంతమేర)
2. నోటీసు అందిన 15 రోజులలోపు పై మొత్తాన్ని చెల్లించవలసిందిగా మీరు ఇందుమూలంగా నిర్దేశించబడ్డారు, లేని పక్షంలో బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల చట్టం 1993 మరియు దాని క్రింద వున్న నిబంధనల ప్రకారం ఋణాల రికవరీని రికవరీ చేయాలి.
3. తదుపరి విచారణ తేదీలో లేదా ముందు మీ ఆస్తుల వివరాలను అఫిడవిట్‌పై ప్రకటించవలసిందిగా మీరు ఇందుమూలంగా ఆదేశించబడ్డారు
4. మీరును క్రింది సంతకం చేసిన అధికారి ఎదుట తేదీ:19/11/2026న ఉదయం 10:30 గం॥లకు తదుపరి విచారణ కోసం హాజరు కావలసిందిగా ఆదేశించబడుతున్నారు.
5. పైన పేర్కొన్న మొత్తానికి అదనంగా మీరు చెల్లించవలసి వుంటుంది.
ఎ) ఈ సర్టిఫికేట్/అమలు ప్రక్రియల నోటీసు తర్వాత వెంటనే ప్రారంభమయ్యే కాలానికి చెల్లించాల్సిన వడ్డీ;
బి) ఈ నోటీసు యొక్క సేవకు సంబంధించి అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులు మొత్తాన్ని రికవరీ చేయడానికి తీసుకోవలసిన ఇతర ప్రక్రియ.
(నా స్వహస్తంతో మరియు ట్రిబ్యునల్ ముద్రికతో 15/10/2026న జారీచేయబడినది).

సం/- రికవరీ ఆఫీసర్
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, హైదరాబాద్ (డిఆర్‌టి–2)

## గంజాయి తరలిస్తున్న యువకుడి అరెస్ట్


అనపర్తి ఐఎల్‌టీడీ వద్ద నిందితుడి వాహనాన్ని తనిఖీ చేస్తున్న పోలీసులు

అనపర్తి: గంజాయి రవాణా చేస్తున్న యువకుడిని అనపర్తి పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్సై వి.సుజాత తెలిపిన వివరాల ప్రకారం.. అనపర్తి ఐఎల్‌టీడీ జంక్షన్ సమీపంలో వాహనాలను తనిఖీ చేస్తుండగా జీబీఆర్ కళాశాల ఎదురుగా ఉండే కాలనీలో నివాసం ఉండే కొల్లాటి శ్రీతేజ అనే 19 ఏళ్ల యువకుడి వద్ద రూ.2 లక్షల విలువైన నాలుగు కిలోల గంజాయిని పట్టుకున్నామన్నారు. అతడిని విచారించగా వివిధ పోలీస్‌స్టేషన్ల పరిధిలో 9 మోటార్ బైక్‌లను కూడా చోరీ చేసినట్టు అంగీకరించాడన్నారు. దీంతో ఆ వాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు.

## 20 మందిని రక్షించిన కోస్ట్‌గార్డ్ సిబ్బంది


సహాయక చర్యలకు వెళ్లిన కాకినాడ కోస్ట్‌గార్డ్ సిబ్బంది

కాకినాడ క్రైం: అర్నబ్ తుపాను ఉధృతికి అంతర్వేది తీరానికి కొట్టుకొచ్చిన వాణిజ్య నౌక సిగ్మపెర్ల్ రెస్క్యూ ఆపరేషన్ విజయవంతమైంది. కాకినాడ కోస్ట్ గార్డ్ కల్నల్ రంజిత్ ఆధ్వర్యంలో సిబ్బంది నౌకలో ప్రయాణిస్తున్న 20 మందిని రక్షించారు. సుజయ్ నౌక కోస్ట్‌కార్డు సిబ్బందిని విజయవంతంగా సిగ్మపెరల్ వద్దకు చేర్చింది. గురువారం నిర్వహించిన ఈ రెస్క్యూలో సాంకేతిక కీలక పాత్ర పోషించింది. విశాఖపట్నం నుంచి సింగపూర్ వెళ్తున్న వాణిజ్య నౌకలో 20 మంది సిబ్బంది ఉండగా వారంతా సురక్షితంగా ప్రాణాలతో బయటపడ్డారు. నౌక పరిస్థితిని అధికారులు అంచనా వేస్తున్నారు. నౌక పొట్టభాగం (హల్), అంతర్గత యంత్రాలకు ఏమైనా నష్టం వాటిల్లిందా, సమీప తీరానికి నౌకను చేర్చగలమా అనే అంశాలను అధికారులు పరిశీలిస్తున్నారు.

# కన్నీటి వరద

- వరదలో కొట్టుకుపోయి తండ్రి, ఇద్దరి కుమారుల మృతి
- శంఖవరంలో విషాదం


రాజేష్ మృతదేహాన్ని తీసుకువస్తున్న గ్రామస్తులు

ప్రత్తిపాడు రూరల్ (శంఖవరం): అర్నబ్ తుపాను ఆ కుటుంబంలో కన్నీటి వరదను పారించింది. తండ్రి, ఇద్దరు కుమారులను దూరం చేసి, తీరని శోకం మిగిల్చింది. శంఖవరం గ్రామానికి చెందిన పిల్లా నారాయణరావు (ఎతిమాని) (55), ఆయన కుమారులు దుర్గాప్రసాద్ (30), రాజేష్ (20) పంపా వరదలో కొట్టుకుపోయి మృతి చెందడంతో ఆ గ్రామంలో విషాదం నెలకొంది. పొలంలో మోటారు తెచ్చేందుకు బైక్‌పై వెళ్లిన వీరు శంఖవరం –మండపం రహదారిపై పంపా కాలువ దాటే క్రమంలో ఉధృతంగా ప్రవహిస్తున్న వరద నీటిలో ముగ్గురూ కొట్టుకుపోయి మృతి చెందారు.

### చక్కని కుటుంబం

నారాయణరావుకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తె. వారిలో వారిలో ఒక కుమార్తెకు, కుమారుడికి వివాహాలు జరిగాయి. పెద్ద కుమారుడు దుర్గాప్రసాద్‌కు నాలుగేళ్ల క్రితం వివాహమైంది. చిన్న కుమారుడు రాజేష్ దివిలిలోని కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఐటీఐ చదువుతున్నాడు. చదువుకుని జీవితంలో స్థిరపడతాడని ఆశలు పెట్టుకున్న కుటుంబానికి అతడి మరణం తీరని లోటుగా మారింది. పెద్ద కుమారుడు దుర్గా ప్రసాద్‌కు కొడవలి గ్రామానికి చెందిన మేనమామ కుమార్తె కామేశ్వరమ్మతో నాలుగేళ్ల క్రితం వివాహమైంది. భర్త మరణ వార్త విన్న కామేశ్వరమ్మ కన్నీరు మున్నీరుగా విలపించింది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వరదకు బలికావడంతో శంఖవరం గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. విషయం తెలిసిన గ్రామస్తులు ఘటనా స్థలికి చేరుకున్నారు. ప్రకృతి వైపరీత్యం ఓ కుటుంబాన్ని చిన్నాభిన్నం చేయడం స్థానికులను కలచివేసింది.

## కంపెనీ పైకప్పు నుంచి పడి ఇద్దరు కార్మికుల మృతి

- వారిలో ఒకరు రాజమహేంద్రవరం వాసి
- తిరుపతి జిల్లాలో ఘటన

రేణిగుంట(తిరుపతి): రేణిగుంట మండలం గాజుల మండ్యం పారిశ్రామికవాడలోని పీఆర్ రోలింగ్ కంపెనీ పైకప్పు నుంచి జారిపడి గురువారం ఇద్దరు కార్మికులకు మృతి చెందారు. పోలీసుల కథనం మేరకు.. ఆ కంపెనీలో సుమారు 30 అడుగుల ఎత్తులోని పైకప్పుపై సిమెంట్ రేకులు అమర్చే పనిలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన అర్మాన్ (37), రాజమహేంద్రవరానికి చెందిన మధమణి వీర వెంకట గోపాల్ (29) నిమగ్నమై ఉన్నారు. ఈ క్రమంలో నిచ్చెన ఎక్కుతుండగా వారి బరువుకు సిమెంట్ రేకులు విరిగిపోవడంతో ఇద్దరూ ఒకరి తర్వాత ఒకరు కింద పడిపోయి తీవ్ర రక్తగాయాలకు గురయ్యారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం తిరుపతిలోని రుయా ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందారు.

## అట్లతద్దెకి వెళితే ఇల్లు దోచేశారు..

- ఉపాధ్యాయుడి ఇంట్లో భారీ చోరీ
- 23 కాసుల బంగారం అపహరణ


చోరీ జరిగిన ఇంటిని పరిశీలిస్తున్న క్లూస్ టీమ్

సీతానగరం: మండల కేంద్రమైన సీతానగరం దేవాంగుల వీధిలో నివాస ఉంటున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు వేల్పూరి వెంకటేశ్వరరావు ఇంట్లో బుధవారం రాత్రి భారీ చోరీ జరిగింది. 23 కాసుల బంగారు ఆభరణాలు, కడ్డీలు దొంగతానికి గురయ్యాయి. బాధితులు, పోలీసుల వివరాల ప్రకారం.. వేల్పూరి వెంకటేశ్వరరావు తన భార్య, ఇద్దరు కుమార్తెలతో కలిసి అట్లతద్ది పండగ కోసం అత్తారింటికి వెళ్లారు. దొంగలు బుధవారం రాత్రి మారు తాళాలతో ప్రధాన ద్వారాన్ని తెరచి లోపలకు ప్రవేశించారు. అక్కడ బీరువాలోని 23 కాసుల బంగారు ఆభరణాలు, బంగారు కడ్డీలను అపహరించుకుపోయారు. ఇంటి తలుపులు తెరచి ఉండటాన్ని గమనించిన స్థానికులు గురువారం ఉదయం ఇచ్చిన సమాచారంతో వెంకటేశ్వరరావు ఇంటికి వచ్చి, చూడగా దొంగతనం విషయం బయటపడింది. సమాచారం అందుకున్న ఎస్సై ఎల్.శ్రీను నాయక్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. క్లూస్ టీమ్ రంగంలోకి దిగి వేలిముద్రలు, ఇతర ఆధారాలను సేకరించింది. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

## 18 గంటలు ఆలస్యంగా నడిచిన రైళ్లు


రాజమహేంద్రవరం రైల్వేస్టేషన్‌లో ప్రయాణికుల రద్దీ

రాజమహేంద్రవరం సిటీ: తుపాను ప్రభావంతో జిల్లా మీదుగా రాకపోకలు సాగించే పలు రైళ్లు గురువారం 15 నుంచి 18 గంటలకు పైగా ఆలస్యంగా నడిచాయి. వీటిలో ఎక్కేందుకు రైల్వే స్టేషన్‌కు వచ్చిన ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఉదయం సమయంలో చేరుకోవాల్సిన పలు రైళ్లు రాత్రి అయినా రాకపోవడంతో ప్లాట్‌ఫాంలపై ఎదురు తెన్నులు చూశారు. రైళ్ల రాకపోకల్లో జాప్యం నెలకొనడంతో ప్రయాణికుల సౌకర్యార్థం 75693 05679 హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్టు రాజమహేంద్రవరం స్టేషన్ చీఫ్ టికెట్ ఇన్‌స్పెక్టర్ సుంకర చంద్రమౌళి తెలిపారు.

**నేడు పలు రైళ్లు రద్దు :** వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో పలు రైళ్ల రాకపోకలను రద్దు చేస్తూ రైల్వే అధికారులు పర్యటించారు. 29వ తేదీన ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ హౌరా (12840), ఖరగపూర్ –విల్లుపురం (22603), షాలిమార్ – యశ్వంతపూర్ (18063), భువనేశ్వర్ – న్యూసీఎస్టీ ముంబై (11020) రైళ్లను గురువారం రద్దు చేయడంతో శుక్రవారం రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్‌కు రావు. అలాగే 30, 31 తేదీల్లో షాలిమార్ – చర్లపల్లి (18045), చర్లపల్లి – షాలిమార్ (18046) రైళ్లు రద్దయ్యాయి.

## బ్రహ్మాండ నాయకుని బ్రహ్మోత్సవం

- వాడపల్లిలో వైభవంగా ప్రారంభం
- భారీగా తరలివచ్చిన భక్తులు


స్వామివారి శేష వాహన సేవ

ఆత్రేయపురం: బ్రహ్మాండ నాయకుని బ్రహ్మోత్సవాలతో కోనసీమ తిరుపతిగా పేరుగాంచిన వాడపల్లి భక్తజన సంద్రమైంది. అశేష భక్త జనవాహిన నడుమ గురువారం అంగరంగ వైభవంగా ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయాన్ని వివిధ రకాల పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. రంగురంగుల విద్యుద్దీపాలతో తీర్చిదిద్దారు. రాత్రి కన్నుల పండువగా శ్రీదేవి భూదేవి సమేత స్వామి వారి ఉత్సవమూర్తులను శేష వాహనంపై మాడ వీధులలో ఊరేగించారు. బ్రహ్మోత్సవాల ప్రారంభ పూజా కార్యక్రమాల్లో దేవదాయ శాఖ ఉప కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు, ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు దంపతులు పాల్గొన్నారు. టీటీడీ వేద పండితులు ఖండవల్లి రాజేశ్వర వరప్రసాదాచార్యులు పర్యవేక్షణలో ఆలయ అర్చకులు, వేద పండితుల బృందం సభ్యులు పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, సిబ్బంది, సేవా కార్యకర్తలు పాల్గొని భక్తుల వసతుల కల్పనకు సహకరించారు.

**బ్యాంక్ ఆఫ్ బరోడా** बैंक ऑफ़ बड़ौदा
**బ్యాంక్ ఆఫ్ బరోడా, లక్ష్మీపురం బ్రాంచి**
డోర్ నెం.5-87-6, లక్ష్మీపురం మెయిన్ రోడ్డు, గుంటూరు-522007. ఫోన్: 0863-2272003, Email: LAKSHM@bankofbaroda.bank.in

**స్థిరాస్తుల విక్రయం కొరకు అమ్మకం నోటీసు అనుబంధం-IV-ఎ (రూల్ 8(6) & 9(1) చూడవలెను)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క అమలులోని నిబంధనలు మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 లోని రూల్ 8 (6) & 9 (1) నిబంధనలతో చదవబడిన స్థిరాస్తి అమ్మకం కొరకు ఈ-వేలం విక్రయ ప్రకటన.

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు), తనఖాదారు(లు) మరియు హామీదారు(లు) కు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా/ఛార్జ్ చేయబడి బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటార్) స్వాధీనము చేసుకొనబడి ఈ దిగువ చెప్పబడిన ఖాతా(లు) యొక్క మొత్తములు తిరిగి వసూలు చేసుకొనుటకు సదరు స్థిరాస్తులను "ఎక్కడ ఏమి వున్నదో అదే" అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "ఏదైతే ఉన్నదో అదే" "ఎటువంటి పూచీకత్తు లేకుండా" ప్రాతిపదికన అమ్మకం జరుపబడును. ఋణగ్రహీత(లు)/ తనఖాదారు(లు) / హామీదారు(లు)/ సెక్యూర్డ్ అసెట్స్/లు/ బకాయిలు/ రిజర్వ్‌ధర/ ఇ-వేలం తేదీ సమయం, బయానా మరియు బిడ్ పెంపుదల మొత్తం వివరాలు ఈ దిగువ పేర్కొనబడినవి.

| ఋణగ్రహీతలు / హామీదారులు / తనఖాదారులు పేర్లు మరియు చిరునామా | స్థిరాస్తుల వివరములు | బకాయి మొత్తము |
|---|---|---|
| 1) ఋణగ్రహీత: M/s.ధరణి ఇన్‌ఫ్రాటెక్ ప్రైవేట్ లిమిటెడ్, రిజిస్టర్డ్ ఆఫీసు: ఫ్లాట్ నెం.401, 4వ అంతస్తు, శ్రీ భ్రమరి హోమ్స్, విద్యా నగర్, 1వ లైన్, గుంటూరు-522007, ఆంధ్రప్రదేశ్. 2) డైరెక్టర్/హామీదారులు: శ్రీ నాగి రెడ్డి దుర్గా మహేష్, డైరెక్టర్‌చే ప్రాతినిధ్యం వహిస్తున్న M/s. ధరణి ఇన్‌ఫ్రాటెక్ ప్రైవేట్ లిమిటెడ్, తండ్రి: శ్రీ బాబూ రావు, డోర్ నెం: 80-1-8, జయ శ్రీ గార్డెన్స్, 3వ వీధి, ఏ వి అప్పారావు రోడ్, రాజమండ్రి (అర్బన్), తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533101. 3) శ్రీమతి మీనాక్షి నాగి రెడ్డి, భర్త: శ్రీ నాగి రెడ్డి దుర్గా మహేష్, డోర్ నెం: 80-1-8, జయ శ్రీ గార్డెన్స్, 3వ వీధి, ఏ వి అప్పారావు రోడ్, రాజమండ్రి (అర్బన్), తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533101. 4) శ్రీ కంచేటి శ్రీనివాస రావు, డైరెక్టర్‌చే ప్రాతినిధ్యం వహిస్తున్న M/s.ధరణి ఇన్‌ఫ్రాటెక్ ప్రైవేట్ లిమిటెడ్, తండ్రి: శ్రీ వర ప్రసాద రావు, డోర్ నెం: 2-7/3, భట్లూరు, సత్తెనపల్లి, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522403. 5) శ్రీ పెంకే కోటేశ్వరరావు, తండ్రి: రాంబాబు, హిందూ, వయస్సు: 46 సం॥, డి.నెం: 77-2-27, గాంధీపురం, రాజమండ్రి, తూర్పు గోదావరి జిల్లా-533101 (హామీదారు) | ఆస్తి-I: (పెదకాకాని యస్ఆర్ఓ. వద్ద రిజిష్టర్ అయిన 29-04-2017 తేదీ గల సేల్ డీడ్ నెం.1303/2017, ప్రకారం) షెడ్యూలు-ఎ: గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్-డిస్ట్రిక్ట్, పెదకాకాని మండలం, అగతవరప్పాడు గ్రామ పంచాయతీ ఏరియా, అగతవరప్పాడు గ్రామము, డి.నెం.128/1A, 128/3, యి॥ 8-78 సెం॥, 567-31 చ.గ. పార్క్ వ్యూ రెసిడెన్సీ అపార్ట్‌మెంట్‌కు సరిహద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం.12 తూర్పు వైపు 55 అ., దక్షిణం: ఈ నెంబర్ భూమి 97-1 అ., పడమర: అగతవరప్పాడు గ్రామం డి.నెం.38 సర్వార్ రోడ్డు-56 అ. ఉత్తరం: 30 అ. వెడల్పు గల రోడ్డు - 87-1 అ. ఈ సరిహద్దుల లోపల 567-31 చ.గ. లేదా 474-32 చ.మీ. విస్తీర్ణం మరియు అన్ని ఈజ్‌మెంట్ హక్కులు. షెడ్యూలు-బి: పైన పేర్కొన్న ఎ-షెడ్యూలు స్థలంలో అవిభాజ్యమైన మరియు ప్రత్యేకించబడని 56-33 చ.గ. లేదా 47-09 చ.మీ., పార్క్ వ్యూ రెసిడెన్సీ, 1వ అంతస్తు ఫ్లాట్ నెం. 202 ట్రిపుల్ బెడ్ రూమ్ ఫ్లాట్. తూర్పు: శూన్యాకాశము, దక్షిణం: శూన్యాకాశము, పడమర: మెట్లు, ఉమ్మడి వరండా మరియు లిఫ్ట్, ఉత్తరం: శూన్యాకాశము. ఈ సరిహద్దుల లోపల 1541 చ.అ. (ఫ్లాట్ విస్తీర్ణం 1233 చ.అ. + ఉమ్మడి, పార్కింగ్ విస్తీర్ణం 308 చ.అ.) పార్క్ వ్యూ రెసిడెన్సీ, మొదటి అంతస్తు, ఫ్లాట్ నెం.202 మరియు కలప, కప్పు, తలుపులు, కిటికీలు మరియు అపార్ట్‌మెంట్ ఉమ్మడి హక్కులు ఉమ్మడి వరండాలు, లిఫ్ట్, మెట్లు, నీటి కనెక్షన్, మోటార్, బోరు ఉమ్మడి సదుపాయాలు, జనరేటర్లు ఇతర ఉమ్మడి హక్కులు, స్టిల్ట్ అంతస్తులో కార్ పార్కింగ్. **ఆస్తి-1: రిజర్వ్‌ధర: రూ.34,94,340/- ధరావతు: రూ.3,49,434/- బిడ్ పెంపుదల: రూ.20,000/-** ఆస్తి-II: (రాజమండ్రి యస్ఆర్ఓ. వద్ద రిజిష్టర్ అయిన 21.11.2015 తేదీ గల సేల్ డీడ్ నెం.11841/2015 ప్రకారం) తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి మున్సిపాలిటీ, రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్, గాంధీపురం-3 గ్రామము, ఆర్.యస్.నెం.266/P, మున్సిపల్ పాత వార్డు నెం.31, కొత్త వార్డు నెం.12, డోర్ నెం.77-2-27, మున్సిపల్ అసెస్‌మెంట్ నెం.61585 నందు గల పూరింటితో కూడిన 249 చ.గ. విస్తీర్ణం గల నివాస గృహ ఆస్తికి సంబంధించిన మొత్తం భాగం మరియు సరిహద్దులు: కొలతల వివరాలు: తూర్పు: రోడ్డు-42 అ., దక్షిణం: బొక్కా శ్రీనివాసరావు గారి ఇల్లు-54 అ.; పడమర: బొక్కా శ్రీనివాసరావు గారి ఇల్లు-41 అ.; ఉత్తరం: తాటి భాస్కరమ్మ గారి ఇల్లు-54 అ. **ఆస్తి-2: రిజర్వ్‌ధర: రూ.1,36,13,670/- ధరావతు: రూ.13,61,367/- బిడ్ పెంపుదల: రూ.20,000/-** | ది.06.09.2025 తేదీనాటికి రూ. 92,56,764.62 (అక్షరాల తొంబై రెండు లక్షల యాభై ఆరు వేల ఏడు వందల అరవై నాలుగు రూపాయలు మరియు అరవై రెండు పైసలు మాత్రమే) + 07.09.2025 నుండి జమకూడని వడ్డీ మరియు మొత్తం బకాయి వసూలయ్యేంత వరకు అయ్యే ఇతర ఛార్జీలు |
| స్వాధీనత స్వభావం: భౌతిక. | ఆస్తుల యొక్క తనిఖీ తేదీ మరియు సమయం: 15.11.2026 నుండి 25.11.2026 వరకు ఉ॥ 10.00 గం॥ల నుండి మ॥ 05.00 గం॥ల వరకు (ముందస్తు అనుమతితో మాత్రమే) | |

**ఇ-వేలం తేదీ మరియు సమయం: 26.11.2026, మ॥ 2.00 గం॥ల నుండి సా॥ 6.00 గం॥ల వరకు**

విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కొరకు, దయచేసి వెబ్‌సైట్ లింక్ https://www.bankofbaroda.in/e-auction.htm మరియు ఆన్‌లైన్ వేలం పోర్టల్ https://Baanknet.com ను సందర్శించండి. అలాగే, ఆసక్తి గల బిడ్డర్లు అధీకృత అధికారిని మొబైల్ నం: 8977513912 పై సంప్రదించవచ్చు.

తేదీ: 28-10-2026, ప్రదేశము: గుంటూరు
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

SITE FOR SALE
రాజమండ్రి, మల్లయ్యపేట, 40 Feet మెయిన్ రోడ్డులో వ్యాపారం / బిజినెస్‌కు అనుకూలంగా ఉత్తరముఖం 177 చదరపు గజాలు స్థలము అమ్మబడును. సెల్ : 94404 02307 [R-1863]

Wanted
జయంతి లాల్ అండ్ సన్స్ కిరాణా & మసాలా షాప్ నెం.A38, SVG మార్కెట్, RJY నందు పనిచేయుటకు యువకులు కావలెను. సంప్ర: ✆ : 98495 44360 [R-1307725]

**గమనిక**
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.